గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ

గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్,అక్టోబర్5: కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీకిట్స్)ను గీత కార్మికులు సద్వినియోగం చేసుకొవాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 27 మంది గీత కార్మికులకు బోయినిపెల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్లారెడ్డి చేతుల మీదుగా సేఫ్టీ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజీ వెల్ఫేర్ శాఖ అధికారులు కేశురాం,రాజేశ్వర్,ముజీహిద్, శ్రీనివాస్,కమల్‌రాజ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్.

రామంతాపూర్,అక్టోబర్ 5: చిలుకానగర్‌డివిజన్‌లో రూ.59 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్,వర్క్‌ఇన్‌స్పెక్టర్ కేదార్ , నాయకులు కొండల్‌రెడ్డి,అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్,బాలు, శ్యామ్, బంటిగౌడ్, చిన్న,బ్యాంక్ కాలనీ అధ్యక్షులు మనోజ్ శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

హెచ్ఎంటీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ జితేంద్రనాథ్

మల్కాజిగిరి, అక్టోబర్ 5: ప్రజకు మౌలిక వసతులు కల్పిస్తామని మచ్చబొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ అన్నారు. శనివారం హెచ్ఎంటీ కాలనీలో రూ.37లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణపనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయాలి

మల్కాజిగిరి, అక్టోబర్ 5: ప్రజల ఆరోగ్యం కోసం పారిశుధ్య కార్మికులు కృషి చేయాలని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం ప్రశాంత్‌నగర్ కాలనీలో పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ రిక్షా ట్రాలీలను అందజేశారు. కాలనీల్లో చెత్త సేకరణపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం, రాము తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న శామీర్‌పేట సీఐ శ్రీనాథ్.

శామీర్‌పేట, అక్టోబర్ 5: నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ అన్నారు. శామీర్‌పేట పోలీస్ స్టేషన్ సమావేశ మందిరంలో శనివారం దుర్గాదేవి మండపాల నిర్వాహకులు, సౌండ్ సిస్టమ్ ఆపరేటర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ సమావేశంలో మండపాలనిర్వాహకులు,ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

సమస్యల పరిష్కారానికి ముందుంటాం

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

- ఎంపీ ఈటల రాజేందర్
- నియోజకవర్గాన్ని అద్దంలా తీర్చిదిద్దాం
- ఎమ్మెల్యే మల్లారెడ్డి
- గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

మేడ్చల్ రూరల్, అక్టోబర్ 5: ప్రజలకు మౌలిక వసతులు సమకూర్చి సమస్యలు లేకుండా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో రూ 7.73 కోట్లతో చేపట్టిన అంతర్గత మురికి కాలువలు, సీసీ రోడ్లకు ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి ఎంపీ శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమే కాకుండా కొత్తగా అభివృద్ధి చెం దుతున్న నగరమని అన్నారు. ఈ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్య, వాటర్ సమస్య, తాగునీటి సమస్యల పరిష్కారానికి ఎంతచేసినా కూడా తక్కువేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని చెబుతున్నారని, కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతులు కల్పించి, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తాము ముందుంటామన్నారు. అనంతరం మేడ్చ ల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ అసెంబ్లీ నియోజవకవర్గంలో ఉన్న మూడు కార్పొరేషన్‌లు, ఏడు మున్సిపాలిటీలు, 61 గ్రామాలను అద్దంలెక్క తీర్చిదిద్దామన్నారు. 61గ్రామాల్లో రోడ్డు లేని గ్రామం లేదని, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని ఒక్కో వార్డులో నాలుగున్నర కోట్ల నిధులతో పనులు చేపట్టామని తెలిపారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ఎంపీ మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ స్వామి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్, పెంట య్య, శ్రీనివాస్ యాదవ్, హేమంత్‌రెడ్డి, లలిత, శ్రీలత, వీణ, సరస్వతి, రాజకుమారి, అంతోనమ్మ, హంసరాణి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మోహన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన

కాప్రాడివిజన్ బంజారాకాలనీలో కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

కాప్రా, అక్టోబర్ 5: ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రాడివిజన్ పరిధిలోని సైనిక్‌పురి, వినాయక్‌నగర్ ఫేజ్-2, అరుణ్ కాలనీల్లో రూ. 87లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు, బంజారా కాలనీలో రూ.28లక్షలతో చేపట్టే కమ్యూనిటీహాల్ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ స్వర్ణరాజు ముఖ్యఅతిథులుగా విచ్చేసి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలోని కాలనీల్లో అభివృద్ధి పనులు, సంక్షేమకార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. కార్పొరేటర్ స్వర్ణరాజు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి ఉప్పల్‌లో డివిజన్ల అభివృద్ధికి రూ.కోటి చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించారని, మంజూరు చేసిన సీఎంకు, అందుకోసం కృషిచేసిన నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డికి కాప్రా డివిజన్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాప్రా డివిజన్‌లో అన్నికాలనీల అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని డివిజన్‌ను అభివృద్ధిలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఈ బాలకృష్ణ, ఏఈ సూరజ్, నాయకులు బద్రుద్దీన్, నవీన్‌గౌడ్,ఇంద్రయ్య, గిల్బర్ట్, నాగశేషు, పవన్‌కుమార్, మల్లారెడ్డి, విఠల్‌నాయక్, షాబుద్దీన్, పోచయ్య, వాలియానాయక్ పాల్గొన్నారు.

జలమండలి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

ఉప్పల్: మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో శనివారం జలమండలి అధికారులు జీఎం. సంతోశ్, మేనేజర్ వేణుగోపాల్‌లతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వెంటనే చర్యలు తీసుకొని కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఉప్పల్:మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని భక్షిగూడ కాలనీలో పోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్టాపన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,నేతలు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం

కుషాయిగూడ పారిశ్రామికాడలోని ప్రధాన రోడ్డుపై వెలిసిన అక్రమ షెడ్ యజమానితో మాట్లాడుతున్న ఐలా కమిషనర్ ప్రభాకర్

ఉప్పల్,అక్టోబర్ 5: కుషాయిగూడ పారిశ్రామికవాడలోని రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారాలు సాగిస్తున్న వాణిజ్య సముదాయాలను గుర్తించి తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కుషాయిగూడ ఐలా కమిషనర్ ప్రభాకర్ పేర్కొన్నారు. కుషాయిగూడ పారిశ్రామికవాడలోని ప్రధాన రోడ్డులో వెలసిన అక్రమ వాణిజ్య సముదాయాలను ఐలా పాలకవర్గం ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి శనివారం ఐలా కమిషనర్ ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లను ఆక్రమించుకొని ఏర్పాటు చేసిన షెడ్లు, తోపుడు బండ్లు, అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా పది రోజుల్లోపు తొలగించాలని ఆయన సూచించారు.అక్రమ పార్కింగ్‌లకు పాల్పడితే అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐలా సొసైటీ కార్యదర్శి వెంకట్‌రామ్, నరేశ్, కింగ్స్‌బాబు, బాబురావు, మధుసూదన్, సాంబశివరావు,పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం చేయండి

టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్‌తో దళిత సంఘం నేతలు.

బోడుప్పల్,అక్టోబర్5:ల్యాండ్ పూలింగ్ ద్వారా గతంలో సేకరించిన పెద్ద కంచ భూమిని అభివృద్ధి చేసి బోడుప్పల్ దళితులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకులు చంటి శ్రీను, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాపోలు రాములు శనివారం బోడుప్పల్ మేయర్ అజయ్‌యాదవ్‌ను,టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఎకరాకు 6వందల చదరపు గజా ల స్థలాన్ని తీసుకుని దళితులం భూయిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. న్యాయపరమైన చిక్కలను తొలగించి త్వరగా భూమిని చేలంచేసి దళితులకు న్యాయం చేసే దిశగా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. కార్యక్రమంలో దళిత నాయకులు శంకరయ్య, నర్సింహ, కుమార్, జంగయ్య, కిషన్, రామస్వామి,రాజు, శ్రీకాంత్, శివ, రాము, సురేశ్ పాల్గొన్నారు.

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మేయర్ శాంతి ఆధ్వర్యంలో శనివారం గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మేడ్చల్‌కలెక్టరేట్: దమ్మాయిగూడ మున్సిపాలిటీ వద్ద గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతిలో చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమిషనర్ ఎ.నాగమణి

మెరుగైన సేవలందించడమే లక్ష్యం

అంబులెన్స్ సర్వీస్‌లను ప్రారంభిస్తున్న దాట్ల ఫౌండేషన్ ట్రస్ట్ మేనేజింగ్ త్రిశన్యరాజు, ఇంపాక్ట్ గురు ఫౌండేషన్ సీఈవో సందీప్ తల్వార్

శామీర్‌పేట, అక్టోబర్ 5 : గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన వైద్య, అత్యవసర సేవలందించడమే లక్ష్యంగా బయలాజికల్ ఈ లిమిటెడ్ దాట్ల ఫౌండేషన్ ట్రస్ట్ మేనేజింగ్ త్రిశన్యరాజు, ఇంపాక్ట్ గురు ఫౌండేషన్ సీఈవో సందీప్ తల్వార్ అన్నారు. మూడు చింతలపల్లి మండల కొల్తూర్ గ్రామంలోని బయలాజికల్ ఈ లిమిటెడ్ సెజ్ కంపెనీ దాట్ల ఫౌండేషన్-ఇంపాక్ట్ ఫౌండేషన్ సంయుక్తంగా కేర్ ఆన్ వీల్ ఉచిత వైద్య సేవలు, మందుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం సీఎస్ఆర్ కింద ప్రారంభించారు. మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోని 30 గ్రామాల్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ రఘునాదస్వామి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ శిల్పయాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల నర్సింలుయాదవ్, గ్రామ అధ్యక్షుడు నర్సారెడ్డి, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్, అక్టోబరు 5: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలహాబాద్‌కు చెందిన డ్రైవర్ జగదీశ్ (35) లారీలోడ్‌తో మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ గ్రామానికి శుక్రవారం వచ్చాడు. శనివారం తెల్లవారు జామున మునీరాబాద్ గ్రామం నుంచి కండ్లకోయ వైపు రింగు రోడ్డు సర్వీసు రోడ్డులో జగదీశ్, క్లీనర్‌తో కలిసి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఆ సమయంలో వెనుక నుంచి వచ్చిన బైక్ వారిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ జగదీశ్ అక్కడికక్కడే మృతి చెందగా, క్లీనర్‌కు స్వల్పగాయాయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

పలు తీర్మానాలకు పాలకవర్గం ఆమోదం

ఘట్‌కేసర్,అక్టోబర్5: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం శనివారం చైర్‌పర్సన్ ఎం.పావని అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ప్రతి వార్డుకు రూ.20లక్షల చొప్పున దాదాపు రూ.3కోట్ల,60లక్షల పనులకు, మున్సిపాలిటీలో కొత్తగా విలీనమైన గ్రామాల్లో నిర్వహణ,సిబ్బంది వేతనాలు 2025వరకుఅమలు చేయడానికి పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. బతుకమ్మ వేడుకల నిర్వహణ,విలీన గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ,సీసీ రోడ్ల పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు,చెత్త సేకరణ,తదితర పనులకు సమావేశంలో పాలక వర్గం సభ్యులు ఆమోదం తెలిపారు.వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, కమిషనర్ ఎండి సాబేర్ అలీ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం.

యువకుడు అదృశ్యం

పీర్జాదిగూడ, అక్టోబర్ 5: యువకుడు వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..పీర్జాదిగూడ కార్పొరేషన్ పర్వతాపూర్ సాయిఐశ్వర్య కాలనీలో నివాసం ఉంటున్న వెంకటేశ్వర్‌రావు(31) ప్రైవేటు ఉద్యోగి. ఈనెల 3న ఉదయం వికారాబాద్‌కు వెళ్తున్నాని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో శనివారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేద పిల్లలకు ఉచితంగా ఆరోగ్యశిబిరం

రామంతాపూర్,అక్టోబర్ 5: బీరప్పగడ్డలోని చైల్డ్ సురక్షాఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం పిల్లలకు ఆరోగ్యశిబిరం, చెస్ ట్రైనింగ్ శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పల్ ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం సూపర్‌వైజర్ భోగప్రకాశ్,చైల్డ్ సురక్షా ఫౌండేషన్ డైరెక్టర్ మేధసంధీప్,ఎం. సంజయ్,బి.రామచందర్,వి.శశి,ఎస్,నాగప్రియ ,చెస్ కోచ్ సురేశ్,అసోసియోషన్ అధ్యక్షులు రాచకొండ శివకుమార్,గౌరవాధ్యక్షులు లక్ష్మినారాయణ,నాగరాజు,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ సీపీఎం కార్యదర్శిగా లలిత

రామంతాపూర్: చిలుకానగర్ సీపీఎం శాఖ కార్యదర్శిగా లలితను శనివారం జరిగిన మహాసభలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం ఉప్పల్ కార్యదర్శి జె. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పీటర్స్‌లో జరిగిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థులు

సీఎంఆర్ సెట్‌లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న వైర్మన్ గోపాల్ రెడ్డి, అధ్యాపకులు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు. పాల్గొన్న చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి,మహిళలు, యువతులు, సిబ్బంది.

బతుకమ్మ..బతుకమ్మ.. ఉయ్యాలో..

మేడ్చల్ కలెక్టరేట్: కలెక్టరేట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళా అధికారులు,ఉద్యోగులు

మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఉమాదేవి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

సీఎంఆర్ టీసీలో జరిగిన సంబురాల్లో పాల్గొన్న కార్యదర్శి వసంత లత, అధ్యాపకులు

కాప్రా సర్కిల్ కార్యాలయం ఆవరణలో ..

కీసరలోని శ్రద్ధ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

PUBLIC NOTICE

The General Public are hereby informed that under the instructions of my client Polapally Srinivas, S/o.P.Pandaraiah, R/o. Flat No. 510, in 5th Floor, Tulip Block, Krishna Kunj Gardens, Near Govt. High School, Quthbullapur, VTC: Quthbullapur, PO: IDA Jeedimetla, Sub-District Quthbullapur, District: Medchal-Malkajgiri District, Telangana -500055, Cell No. 9296256050 and he purchased the Plot No.15, in Sy. Nos. 309, 319, 320, 321 and 322, admeasuring 167 Sq. yards or 139.6 Sq. Mtrs., situated at Aushapur village and Grampanchayat, Ghatkesar Mandal, Medchal -Malkajgiri District, and bounded by North; Plot No.16, South: Plot No.14, East: Plot No.28, West: 30 Wide Road through a regd. Sale Deed Doc. No. 2363/2018 of SRO Ghatkesar from Kavadi Dharma Reddy rep. by his GPA holder K.Raj Kiran Reddy and the same was rectified vide regd. Rectification by way of Declaration Deed Doc. No. 5523/2024 of SRO Ghatkesar. That on 20-09-2024, he noticed that the original link document i.e., General Power of Attorney Doc. No. 3703/2017, Book-I, Dt.18-08-2017, Registered at SRO Ghatkesar pertaining to the above said property was lost from his custody at Ayyappa Documentations shop, Near Sub-registrar Office Ghatkesar, as such my client hereby request the public that if anyone found kindly return the same to me or to my client. If any person having any objections may notify the same to me or to my above said client within (7) days of publication of this notice. If anyone misuses the said document my client will not be responsible.

Sd/- **V.LINGASWAMY** M.B.A. LL.B
Advocate
Plot No. 37, Maitripuram Colony, Karmanghat, Saroornagar R.R. District-500 079
Cell No.9848389497